


# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 11 మార్చి 2026

4 పేజీలు







## స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు, రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లు కలిగిన

# భక్తులకు నిర్దేశిత సమయంలోనే అనుమతి

తిరుమల, మార్చి 10, మనం న్యూస్: స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు, రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లు కలిగిన భక్తులను వారికి కేటాయించిన స్లాట్ ప్రకారం నిర్దేశిత సమయంలోనే అనుమతించడం జరుగుతుందని టీటీడీ స్పష్టం చేస్తోంది.ఈ నిబంధనను సోమవారం నుండి టీటీడీ కఠినంగా అమలు చేస్తోంది. భక్తులు తమకు కేటాయించిన సమయాని కంటే ముందుగా వచ్చి ఇబ్బంది పడవద్దు. అలాగే సమయం పాటించే భక్తులను ఇబ్బంది పెట్టవద్దు.భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు టీటీడీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకుని తమకు కేటాయించిన సమయానికే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.



### శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని స్కీంకు రూ.10 లక్షల విరాళం

తిరుపతి(టిటిడి), మార్చి 10,మనం న్యూస్:టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని స్కీంకు రూ.10 లక్షల విరాళం అందింది. హైదరాబాద్ కు చెందిన కియోరా ఇన్ఫ్రా కన్ స్ట్రక్షన్ కంపెనీ ఎండీ డా. కోడెల శివరామ కృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ విరాళాన్ని అందించారు.తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో టిటిడి ఈవో ముద్దాడ రవిచంద్రకు దాత విరాళం డీడీని మంగళవారం అందజేశారు.



## భగవద్గీత పుస్తకాల ముద్రణ ఖర్చును కరుణాకర్ రెడ్డి నుండి వసూలు చేయాలి

- టీటీడీ పాలక మండలి రద్దు చేసి స్పెసిఫైడ్ ఆథారిటీ వేయాలి
- సీఎం చంద్రబాబు వ్యవహార శైలి మారాలి
- మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు ఓ.వి రమణ

తిరుపతి,మార్చి 10, మనం న్యూస్:టీటీడీ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ముద్రించిన భగవద్గీత పుస్తకాలను. గోడౌన్లలో నిరూపయోగంగా ఉంచడం కంటే వాటిని అప్పటి మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇంటికి పంపి.. ముద్రణ ఖర్చును ఆయన నుండి వసూలు చేయాలని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యుడు ఓ.వి రమణ డిమాండ్ చేశారు. మంగళవారం తిరుపతి లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల మీడియా సమావేశంలో మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో టీటీడీ పాలకమండలి టీటీడీ ఖర్చులతో ముద్రించిన భగవద్గీత పుస్తకంలో కరుణాకర్ రెడ్డి ముందుమాట రాయడం చట్ట విరుద్ధమన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలోని టీటీడీ పాలకమండలి ఆ.. విషయాన్నీ సాకుగా చూపి పుస్తకాలను పంపిణీ చేయకపోవడం కూడా సరికాదన్నారు. దేవుడి విషయంలో ఇలా ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకోవడం విచారకరమన్నారు. ఇటీవల కాలంలో అనేక వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిని రద్దు చేసి స్పెసిఫైడ్ అథారిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన నాయకులను గుర్తించి తగిన ప్రాధాన్యం ఇచ్చే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించాలని కోరారు. పార్టీ కార్యకర్తల, నాయకుల పట్ల సీఎం వ్యవవహార శైలిలో కూడా మార్పు రావాలని ఆయన అన్నారు.

## గరుడ వారధి పైన ఇక పైన

# ద్విచక్ర వాహనాలు మరియు భారీ వాహనాలు నిషేధం.

- ప్రజల భద్రత కు అధిక ప్రాధాన్యత.

తిరుపతి, మార్చి 10,మనం న్యూస్:తిరుపతి స్మార్ట్ సిటీ అమలు లో భాగంగా జిల్లా కలెక్టర్, యస్పీ మరియు తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ ల కీలక నిర్ణయం. తిరుపతి స్మార్ట్ సిటీ అమలులో భాగంగా ఈ రోజు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు,తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, మరియు సంబంధిత విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అందులో వివిధ అంశాలతో పాటు గరుడ వారధి పైన జరిగే రోడ్డు ప్రమాదాల పైన చర్చించడం జరిగింది. గరుడ వారధి




ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు జరిగిన ప్రమాదాల వివరాలను పరిశీలించి ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలు మరియు భారీ వాహనాల కారణంగా ప్రమాదం జరుగుతున్నట్లు గుర్తించడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రజల భద్రతే ధ్యేయంగా గరుడ వారధి పై ద్విచక్ర వాహనాలు మరియు భారీ ట్రాన్స్పోర్ట్ వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధించడం జరిగింది.

ప్రజల భద్రత దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ నిబంధనను ఖచ్చితంగా పాటించి ప్రమాదాల నివారణకు సహకరించ వలసిందిగా కోరడమైనది. నిబంధనలు ఉల్లంఘించిన వారి పై తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- యూనియన్ బ్యాంక్ మహిళా దినోత్సవంలో నగర మేయర్ డా శిరీష..




అభివృద్ధి చెందుతున్న సమాజంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష అన్నారు.. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ హాజరైనారు.. ఈ సందర్భంగా డా శిరీష మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న సమాజంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

**అన్ని రంగాల్లో కీలక భూమిక**

గతంలో మహిళలు కొన్ని రంగాలకు పరిమితం అయ్యేవారు.. కానీ ఆధునిక మహిళ పురుషులతో సమానంగా ఉన్నతాధికారులుగా , సాంకేతిక నిపుణులుగా, డాక్టర్లుగా, అధ్యాపకులుగా, శాస్త్రవేత్తలుగా, రాజకీయ నేతలుగా అన్ని రంగాల్లో పురుషులకు తీసిపోకుండా రాణిస్తూ సమాజ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. నేడు తిరుపతి నగరం సుందరంగా కనిపిస్తుంది అంటే అందుకు కారణం ప్రజలు నిద్రలేచే లోపు నగరాన్ని సుభ్రంగా తీర్చిదిద్దేది మహిళ.

**తనకోసం కూడా మహిళ ఆలోచించాలి.**

అన్ని రకాల పనులు చేస్తూనే కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా సహకరిస్తుంది మహిళ. ముఖ్యంగా భావి భారత పౌరులను ఉన్నత స్థాయి పౌరులుగా తల్లి పెంపకంలోనే తీర్చిదిద్దుతారు. కుటుంబ బాధ్యతలు నిర్వహణ మహిళ మాత్రమే చేసే అదనపు ప్రత్యేక పని ఈ విషయంలో మహిళ తన ఆరోగ్యాన్ని సైతం పట్టించుకోదు.. మారుతున్న పరిస్థితులలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది.. ప్రతి మహిళా తన ఆరోగ్యానికి ప్రత్యేకంగా కొంత సమయం కేటాయించాలి.. ఒక ప్రసూతి వైద్యురాలిగా ప్రతి మహిళా పిల్లలు, కుటుంబ సభ్యుల బాగు గురించి ఆలోచించినట్లు తన గురించి ఆలోచించని వారినే ఎక్కువ మందిని గమనించాను. ఈ వైకరిలో మార్పు రావాలి. తన ఆరోగ్యాన్ని గురించి కూడా ప్రత్యేక సమయం కేటాయించాలి.

మహిళలు తన వృత్తితో బాటు తనకు నచ్చిన ఆసక్తి ఉన్న అంశాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తోటి మహిళలకు తమ వంతు సాయం చేయడం ద్వారా ప్రతి మహిళా సర్వతోముకాబివృద్ధికి దోహద పడాలని మేయర్ డా శిరీష పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేయర్ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను సన్మానించారు.. చివరగా ఉద్యోగులు, నేతలు, అధికారులు కలిసి మేయర్ డా శిరీష ను ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లా ఇండియన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రమాదేవి మల్టీస్పెషల్టి హాస్పిటల్ వెంటనే సీజ్ చేయండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్



తిరుపతి మార్చి 20 మనం న్యూస్: తిరుపతి నగరంలోని సానిక భవాని నగర్ లో ఉన్న రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ పలమనేరు మండలం జీడిమకుల పల్లికి చెందిన శ్రీనివాస్ అనే యువకుడు బ్రెయిన్ స్ట్రోక్ తో తొమ్మిది రోజుల క్రితం హాస్పిటల్లో అడ్మిషన్ అయినప్పటికీ 3 లక్ష రూపాయలు యాజమాన్యం వసూలు చేయడం జరిగిందని వివరించారు. చివరకు ఠాగూర్ తరహా వైద్యం అందించి తల్లిపుస్తుల తాకట్టు పెట్టి హాస్పిటల్లో ఫీజు చెల్లించిన కుటుంబ సభ్యులు మరణించి నప్పటికీ ఏమాత్రం మానవత్వం చెప్పుకుంటా 45 వేల రూపాయలు చెల్లించాలని మంగళవారం ఉదయం నుంచి మృతదేహాన్ని అంటిపెట్టుకొని దందా నడిపిన ఆసుపత్రి యాజమాన్యం ఏ మాత్రం మానవత్వం లేకపోవడంతో పాటు సంబంధిత ఎమ్మెల్యే ఫోన్ చేసిన స్పందించకుండా నిర్లక్ష్యంగా మాట్లాడి డబ్బులు వసూలు చేసిన హాస్పిటల్ పై హాస్పిటల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వెంటనే విచారణ చేపట్టి హాస్పిటల్ పై విచారణ చేపట్టి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పేదల రక్తాన్ని జలగల్లాగా రక్తం తాగుతున్న రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పై నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. హాస్పిటల్ పై చర్యలు తీసుకొని పక్షంలో తాము ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దానికి తోడు జిల్లా వైద్యానికి శాఖ అధికారులు కూడా ప్రైవేట్ హాస్పిటల్ పై నిర్లక్ష్యం వహించడం బాధ్యత రహితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇంకనైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విచారణ చెప్పటాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీగా తీవ్రంగా ఖండిస్తూ ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కనబడకుండా పోయిన గిరిజన బాలికను

# గంటల్లోనే గుర్తించి కుటుంబానికి చేర్చిన పోలీసులు

- బాలిక భవిష్యత్తుకు భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ
- గిరిజన బాలిక, ఆమె సోదరుడి కోసం రూ.1 లక్ష ఫిక్స్డ్ డిపాజిట్ ప్రకటించిన కలెక్టర్
- పోలీస్ శాఖ తరపున రూ.10 వేల నగదు సహాయం, నూతన వస్త్రాల పంపిణీ




తిరుపతి, మార్చి 10, మనం న్యూస్:గిరిజన బాలికకు భరోసా కల్పిస్తూ ఆమె భవిష్యత్తుకు అండగా నిలిచిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మానవతా దృక్పథంతో సహాయం అందించారు.రుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు గ్రామానికి చెందిన పూజ అనే 10 సంవత్సరాల గిరిజన బాలిక ఈ నెల 3వ తేదీన కనబడకుండా పోయిన ఘటనను జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ చారి మరియు రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల చురుకైన చర్యలతో గంటల వ్యవధిలోనే బాలిక ఆచూకీ కనుగొని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.బాలిక కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న జిల్లా యంత్రాంగం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు బాలిక పూజ, ఆమె సోదరుడు వెంకటేశులు మరియు కుటుంబ సభ్యులను కలుసుకుని వారి పరిస్థితులను స్వయంగా తెలుసుకున్నారు.బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి ₹50,000 చొప్పున మొత్తం ₹1,00,000 ఫిక్స్డ్ డిపాజిట్ అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. అలాగే గురుకుల పాఠశాలలో ఉచిత విద్య, వసతి కల్పించేందుకు ట్రైబల్ వెల్ఫేర్ పీడీ రాజా సోము మరియు బీసీ వెల్ఫేర్ పీడీ ఎం. భరత్ కుమార్ రెడ్డికి తగిన ఆదేశాలు జారీ చేశారు.Aఅదేవిధంగా పోలీస్ శాఖ తరఫున జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పిల్లలకు ₹10,000 నగదు సహాయం అందించడంతో పాటు నూతన వస్త్రాలను అందజేశారు. పిల్లల భవిష్యత్తుకు అవసరమైన సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి నానమ్మ పొల్లమ్మ, తాతయ్య పోలయ్యకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, ఓబులవారిపల్లి ఎస్ఐ మహేశ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

(చిత్తూరు,మార్చ్10మనం న్యూస్,) : రంజాన్ మాసం సందర్బంగా చిత్తూరు పాత బస్టాండ్ బిలాల్ మసీదులో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. తెదేపా నగర మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే.. మసీదు పెద్దలు, మైనారిటీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా మైనారిటీ నగర అధ్యక్షుడు కాలేషా, ప్రధాన కార్యదర్శి అన్సర్ భాషా, వైస్ ప్రెసిడెంట్ అబుల్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు జాఫర్, మసీదు వైస్ ప్రెసిడెంట్ జిలానీ బాయ్, కూటమి మైనారిటీ నాయకులు షంషీర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ పివి వ్యాక్సిన్ వేయడంవలన ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ నివారించవచ్చు

- డాక్టర్ ప్రియాంక

పూతలపట్టు మార్చి 10 మనం న్యూస్: హెచ్ పివి వ్యాక్సిన్ ఆడపిల్లలకు వేయటం వలన గర్భాశయం నందు క్యాన్సర్ నివారించవచ్చునని పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ప్రియాంక తెలియజేశారు. మంగళవారం పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో 14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్ పి వి వాక్సిన్ వేయడం జరిగిందన్నారుఈ వాక్సిన్ వల్ల ఆడపిల్లలకు గర్భశయ క్యాన్సర్ ను నివారించ వచ్చు అని వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు వాక్సిన్ వేసుకున్నవారికి తేలిక పాటి జ్వరం వస్తుందని రెండు రోజులకు పూర్తిగా తగ్గిపోతుందని పిల్లల తల్లితండ్రులకు తెలిపారు ఎటువంటి భయాలు వొద్దు అని తెలిపారు ఈరోజు నుండి ప్రతి రోజు 14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్ పి వి వాక్సిన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూతలపట్టు లో వేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మినారాయణ ఎం, పి, హెచ్ ,ఈ ఓ,నరసింహప్రసాద్ ,హెచ్, ఎస్ ,లు నూర్జాహన్ ధర్మేంద్ర ఎం, ఎల్ హెచ్ ,పి, ఎస్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నా, సాగునీటి పనులు అడుగు ముందుకు పడలేదు

- సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ధ్వజం



మదనపల్లె, మార్చి 10,మనం న్యూస్: రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో వాస్తవాలకు దూరంగా ఉన్నాయని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రతి ఎకరాకు నీరిస్తామని చెబుతున్నప్పటికీ, అన్నమయ్య జిల్లాలోని హంద్రీ-నీవా కాలువ పనులు, వెలిగల్లు ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధులు ఎందుకు కేటాయించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలోనూ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పడం కేవలం రాజకీయ ప్రచారానికే పరిమితమైందని, ఆచరణలో శూన్యమని శ్రీనివాసులు విమర్శించారు. కాలువల మరమ్మతులు లేక, నిధులు అందక సాగునీరు అందక రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల వలెనే ప్రస్తుత ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, పెండింగ్ పనులకు ప్రత్యేక నిధులు కేటాయించి, పనుల పురోగతిని పర్యవేక్షించాలని, కాలువల మరమ్మతులు చేపట్టి, చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "సీమ రైతాంగంపై ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉంటే, మాటలతో సరిపెట్టకుండా వెంటనే పనులు పూర్తి చేసి నీరు విడుదల చేయాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు.

## సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద బీసీ నాయకుల నివాళులు



తిరుపతి మార్చ్ 10 మనం న్యూస్ : సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా స్థానిక బీసీ నాయకులు ఘన నివాళులర్పించారని బీసీ నాయకులు జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం స్థానిక మహిళ యూనివర్సిటీ వద్ద నూతనంగా నిర్మించిన సావిత్రిబాయి పూలే విగ్రహానికి తిరుపతి బీసీ నాయకులు అందరూ కలిసి గజమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా బీసీ నాయకులు అందరూ కలిసి సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథ , వైఎస్ఆర్సీపీ బీసీ నాయకులు సాకం ప్రభాకర్ , తదితర బీసీ నాయకులు అందరూ కలిసి గజమాలను వేసి జై బీసీ జై జై బీసీ అనే నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిగా మహిళలకు విద్యా అవసరమని గుర్తించి వారికి విద్యను నేర్పించిన గురువు సమాజంలో స్త్రీకి చదువు తోపాటు సముచిత స్థానం కల్పించాలని అనేక ఉద్యమాలు చేసి మహిళలకు ఇంటి నుంచి విముక్తి కల్పించిన సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని తిరుపతి బీసీ నాయకులు అందరూ కలిసి ఓ పండగ వాతావరణం లో విగ్రహం ఎదుట బీసీల ఐక్యతకై వారి అభివృద్ధికై కృషి చేయాలని జై జిబిసి జై జై బిసి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, జగన్నాథం , అశోక్ సామ్రాట్, లక్ష్మయ్య , శాకం ప్రభాకర్ ,కరాటే చంద్ర , అశోక్, మధు, కొండా రామారావు, జ్ఞాన శేఖర్, విడగొట్టి రమణ , శంకర, తిరుపతి బీసీ కుల నాయకులు పాల్గొనడం జరిగిందన్నారు

## నిరుద్యోగులకు ఉపాధిపై నైపుణ్య శిక్షణ



శాంతిపురం మండలం మార్చి 10 మనం న్యూస్: శాంతీపురం మండలమునందు నవంబరు 2025 సం, నుండి సిబిఎన్ కమ్యూనిటీ బేస్డ్ నెట్స్ సర్వే నిర్వహించి సుమారు 2000 మంది నిరుద్యోగ యువతను గుర్తించడమైనది. వీరికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాను మేరకు వీరికి పిఎంకెవివై ప్రధాన మంత్రి కౌసల్ వికాస్ యోజన పథకం క్రింద వీరికి తగు నైపుణ్య శిక్షణ అందించి, కుప్పం నియోజకవర్గము లో ఏర్పాటవుతున్న వివిధ కంపెనీలలో వీరికి ఉపాధి కల్పిస్తారని ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ తెలిపారు. అందుకు ఔత్సాహికులు రేపటి నుండి 11.03.2026 మండల సచివాలయం,శాంతీపురం నందు జరిగే నమోదు కార్యక్రమము నందు తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా తెలియజేశారు.

## మహా యజ్ఞంలా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు

- రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్.



మదనపల్లె, మార్చి 10,మనం న్యూస్:"మహా యజ్ఞం" లా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం దిగ్విజయానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క జన సైనికుడికి ధన్యవాదాలు మదనపల్లి లోని పెంచుపాడు రోడ్డు రాగిమాను దగ్గర జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన- జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్. మంగళవారం జనసేన పార్టీ క్రియాశీలకు సభ్యత్వ నమోదు మహా యజ్ఞ శిబిరాన్ని మదనపల్లె నియోజకవర్గం లోని ఎంచుపాడు రోడ్డు రాగి మాను కింద మదనపల్లి జనసేన పార్టీ సీనియర్ నాయకులు సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఉదయం పదిగంటలకు ప్రారంభమైన ఈ శిబిరం ఈశ్వరమ్మ కాలనీ ప్రాంత ప్రజలందరూ కూడా విచ్చేసి జనసేన సభ్యత్వం మరియు కొత్త జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని జనసేన పార్టీ సభ్యులుగా చేరెందుకు ఉత్సాహం చూపిస్తున్నారని ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ జనసేన పార్టీలో చేరేందుకు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని పవన్ కళ్యాణ్ గారు రెండు సంవత్సరాలుగా చేస్తున్నటువంటి అభివృద్ధి మరియు ఆయన నీతి నిజాయితీలకు ప్రజలు మెచ్చి జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాన్ని 400 రూపాయలు కట్టి జనసేన పార్టీలో సభ్యులుగా చేరుతున్నారని ఇంతటి ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ తెలిపారు ప్రజలందరూ ప్రజల కోసం నిత్యం శ్రమించే నాయకుడు పవన్ కళ్యాణ్ గారి నాయ కత్వాన్ని మరింత బలవృతం చేస్తూ జనసేన పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు నడుం బిగించి కృషి చేయాల్సిందిగా కోరారు పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని బలపరచడం అంటే రాష్ట్రాన్ని మరియు దేశాన్ని బలపరచడమే నని ఏమాత్రం స్వార్థం లేకుండా కుటుంబం కంటే దేశం ప్రజలు అని కృషి చేసే పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తి రాజకీయాల్లో మరింత ఉన్న స్థాయికి ఎదిగితే రాష్ట్రానికి దేశానికి మంచిది కాబట్టి ప్రతి ఒక్కరు జనసేన పార్టీ కుటుంబ సభ్యులుగా చేరి జనసేన పార్టీని బలోపేతం చేసి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని బలపరచాల్సిందిగా కోరుతున్నానని మైఫోర్స్ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సందీప్ రెడ్డి, రెడ్డి ప్రసాద్, మహిళా నాయకురాలు శోభ వంశీ స్వామి అరుణ్ కొత్తపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే.. చిత్తూరు అభివృద్ధి







- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- మేయర్ ఎస్ అముద అధ్యక్షతన నగర పాలక కౌన్సిల్ సాధారణ, బడ్జెట్ సమావేశాలు
- అజెండా, టేబుల్ అజెండా అంశాలపై చర్చించి ఆమోదం.
- 026-27 బడ్జెట్ అంచనాలకు ఆమోదం.
- భావోద్వేగాల నడుమ ప్రస్తుత కౌన్సిల్ చివరి సమావేశం.

(చిత్తూరు,మార్చ్10,మనం న్యూస్) : అందరూ కలిసి పని చేస్తేనే చిత్తూరు అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి కోసం కలిసి వచ్చే ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకెళ్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం చిత్తూరు నగరపాలక కౌన్సిల్ సాధారణ సమావేశం నగర మేయరు ఎస్ అముద అధ్యక్షతన జరిగింది. సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు. చిత్తూరు అభివృద్ధి కోసం తనతో కలిసి వచ్చిన మేయర్, డిప్యూటీ మేయర్లు, సభ్యులకు అభినందించారు. ఏ పార్టీలో ఉన్నా.. ప్రజల కష్టాలకు స్పందించి పనిచేయాలన్నారు. చిత్తూరు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పనులు చేయడానికి ముందుకు వచ్చారని అభినందించారు. గడిచిన నాలుగు దశాబ్దాల్లో చిత్తూరు అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగలేదని.. ఈ పరిస్థితిని మార్పు చేసి చిత్తూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్నట్లు వివరించారు. చిత్తూరు ఫారెస్ట్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాలుడు నిరుప్ పేరు మీదుగా నిరూప్ ఫారెస్ట్ రోడ్డుగా పేరు పెట్టామని, ఇందుకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కక్షలతో కూడిన రాజకీయం వల్ల అభివృద్ధి జరగదని.. వాటికి స్థానం లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి చిత్తూరును అభివృద్ధి బాటలో నడిపిద్దామన్నారు. ప్రస్తుత కౌన్సిల్ పదవీకాలం మరో వారం రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో.. పార్టీలకతీతంగా ఆత్మీయ సమావేశం నిర్వహించడం ద్వారా సరికొత్త సంప్రదాయానికి నాంది పలుకుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశానికి సభ్యులందరూ తప్పక హాజరు కావాలని కోరారు.నగర మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ.. గత ఐదేళ్ల కాలంలో నగర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశామని, ఇందుకు సహకరించిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు, డిప్యూటీ మేయర్లు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారి నాయకత్వంలో చిత్తూరు మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుత కౌన్సిల్ ఆఖరి సమావేశం కావడంతో.. డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు బావోద్వేగాలతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులకు సహకరించిన నగరపాలక అధికార యంత్రాంగానికి, ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కౌన్సిల్ సాధారణ సమావేశంలో భాగంగా.. అజెండా, టేబుల్ అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. ప్రధానంగా నగరపాలక పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, రోడ్డు విస్తరణ పనులు, సిమెంట్ రోడ్లు కాలువలు వంటి పనులకు ఆమోదం తెలిపారు. గంగినేని చెరువు పార్కు, ఇతర పార్కుల్లో పలువురు జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటుకు, నగరంలో పలు వీధులు, రోడ్లకు పేర్లు పెడుతూ తీసుకున్న నిర్ణయాలను ఆమోదించారు. నగర పాలక పరిధిలో పలు ప్రాంతాలకు ఇదివరకే ఉన్న దళిత వాడ, హరిజనవాడ, గిరిజన వాడ పేర్లను తొలగిస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. కట్టమంచి వద్ద ఎస్టీపీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. నగరపాలక పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, మేయరు, డిప్యూటీ మేయర్లు, సభ్యుల సహకారం మరువలేనిది అన్నారు. నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.సమావేశంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నగరపాలక అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**2026-27 బడ్జెట్ అంచనాలకు ఆమోదం..**

చిత్తూరు నగరపాలక కౌన్సిల్ బడ్జెట్ సమావేశం నగర మేయరు ఎస్ అముద అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశంలో చిత్తూరు నగరపాలక సంస్థకు చెందిన సాధారణ నిధులు, ప్రభుత్వ గ్రాంట్లకు సంబంధించి 2025-26 సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాలను, 2026-27 సంవత్సరం బడ్జెట్ అంచనాలను ఆమోదించారు.

**సభ్యులకు సత్కారం..**

చిత్తూరు నగరపాలక ప్రస్తుత కౌన్సిల్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు, చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సభ్యులను ఘనంగా సత్కరించారు. మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించి, మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిల్, నగరపాలక సంస్థ తరఫున ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 4 మందికి జరిమానా



(చిత్తూరు,మార్చ్10,మనం న్యూస్):-మద్యం సేవించి వాహనాలు నడిపిన 4 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ. 40,000/- జరిమానా మరియు అందులో ఒక్కరికి జరిమానా తో పాటుగా కోర్టు నందు ఒక రోజంతా నిలబడి ఉండేట్లు సాధారణ శిక్ష విధింపు.. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ టి. సాయినాథ్ ఆధ్వర్యంలో, చిత్తూ రు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ . జి . నిత్య బాబు నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు.వీరిని 10.03.2026 వ తేదీ చిత్తూరు 1st Spl. Judicial 2nd Class Magistrate, కోర్టులో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి శ్రీమతి K. పరిమళ దేవి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం 4 మందికి రూ.40,000/- జరిమానా విధించి అందులో ఒక్కరికి జరిమానా తో పాటు కోర్టులో ఒకరోజంతా నిలబడి ఉండేట్లు సాధారణ శిక్ష విధించడం జరిగింది. అలాగే రోడ్డుపై ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే విధంగా పెట్టీ షాపు నిర్వహించే 6 మందిపై పెట్టీ కేసు నమోదు చేయడం జరిగింది. వీరికి ఒక్కొకరికి రూ. 50/- మొత్తం రూ. 300/- జరిమానా విధించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని తప్పనిసరిగా పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి . నిత్య బాబు హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడిపినప్పుడు మోటారు వాహనాల చట్టం సెక్షన్ 185 ప్రకారం:మొదటి సారి నేరం చేస్తే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చు.రెండవసారి నేరం చేస్తే రూ.15,000 జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చు.కాబట్టి వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు మరియు రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి . నిత్య బాబు కోరారు.

## అపోలో యూనివర్సిటీలో అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి వర్క్ షాప్




(చిత్తూరు, మార్చి 10,మనం న్యూస్):- మురకంబట్టులోని ది అపోలో యూనివర్సిటీలో అకాడమిక్ అఫైర్స్ డైరెక్టరేట్, మానవ వనరుల విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్ ప్రొఫెషనల్ అప్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్ (IUP)లో భాగంగా "ఎంగేజ్, ఇంటరాక్ట్, టీచ్: లార్జ్ అండ్ స్మాల్ గ్రూప్ టీచింగ్ స్ట్రాటజీస్" అంశంపై మంగళవారం వర్క్ షాప్ నిర్వహించారు. అధ్యాపకులు పెద్ద, చిన్న విద్యార్థి సమూహాల్లో సమర్థవంతంగా బోధన చేయడానికి అవసరమైన ఆధునిక బోధన పద్ధతులపై అవగాహన కల్పించారు.క్యాంపస్ లోని డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ది అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక విశ్వవిద్యాలయం నాణ్యత ప్రధానంగా అక్కడి అధ్యాపకుల నైపుణ్యం, బోధన పద్ధతులపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. సమర్థవంతమైన టీచింగ్-లర్నింగ్ విధానాలు అమలు చేసినప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక దృక్పథం పెరుగుతాయని అన్నారు. ఎఐఎంఎస్ ఆర్ లో అమలవుతున్న ఆధునిక మెడికల్ ఎడ్యుకేషన్ మోడల్స్ మంచి ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొంటూ, అలాంటి వినూత్న బోధన పద్ధతులను ఇతర విభాగాల్లో కూడా అమలు చేయాలనే ఉద్దేశంతో ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ వర్క్ షాప్ లో ఎఐఎంఎస్ ఆర్ ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ సచ్చిదానంద అడిగ, ఎఐఎంఎస్ ఆర్ పాథాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతి బ్రహ్మయ్య రిసోర్స్ పర్సన్స్ గా పాల్గొన్నారు. వారు తరగతి గదిలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచే విధానాలు, చిన్న మరియు పెద్ద సమూహాల్లో బోధనను సమర్థవంతంగా నిర్వహించే పద్ధతులపై అధ్యాపకులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఐఎంఎస్ ఆర్ డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె. అగస్టిన్, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ డి. జగదీషన్, ఎసిఎఫ్ అసిస్టెంట్ డీన్ డాక్టర్ జీవన్ తదితరులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ విభాగాల అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరై వర్క్ షాప్ లో పాల్గొన్నారు.



## లడ్డు తయారీ విధానాన్ని ఇంకా మెరుగుపరచాలి!

▪ దేవాదాయ శాఖ ఆర్ ,జె, సి, చంద్రశేఖర్ ఆజాద్ !

పూతలపట్టు కాణిపాకం మార్చి 10 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానము నందు మంగళవారం లడ్డుపోటు తయారీ విధానాన్ని తిరుపతి జోన్ దేవాదాయ శాఖ ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్ పరిశీలించారుఅనంతరం తిరుపతి జోన్ దేవదాయ శాఖ ఆర్.జె.సి చంద్రశేఖర్ ఆజాద్ వినాయక స్వామివారిని దర్శించుకున్నారు, దేవస్థానం లడ్డుపోటు, అన్నదానం, క్యూలైన్లు తదితర ప్రదేశాల్లో పరిశీలించడం జరిగింది, లడ్డు పోటు నందు లడ్డు తయారీ విధానాన్ని పరిశీలించి ఇంకా మెరుగుపరచాలని సూచించారు, అన్నదానం నందు భక్తులకు మెరుగైన రుచికరమైన అన్నప్రసాదాన్ని అందజేయడానికి సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ధనంజయ, ప్రసాద్, హరి మాధవరెడ్డి, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

▪ రౌడీ షీటర్ మరో ఆరు మంది ఆకతాయిలపై బైండోవర్ కేసు.
▪ పద్ధతి మార్చుకొని, సత్ప్రవర్తనతో మెలగండి.
▪ రౌడీ షీటర్ ఎద్దుల బాబు రెడ్డి, ఆకతాయిలకు ఎస్ఐ భక్తవత్సలం కౌన్సిలింగ్.



రామచంద్రాపురం:మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై భక్తవత్సలం హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్ ఎద్దుల బాబు రెడ్డి, 6 మంది ఆకతాయిలకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరమాకుల కండ్రిగ గ్రామానికి చెందిన సస్పెక్టెడ్ రౌడీషీటర్ వై బాబు రెడ్డి గ్రామాలలోని ఆకతాయిలకు మద్యం తాపించి యువకుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు ఏడు మందిపై బైండోవర్ కేసు నమోదు చేసి డిప్యూటీ తహశీల్దార్ ఎం అన్వర్ భాష ముందు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణములో జీవనం సాగించాలని, పద్ధతి మార్చుకోకపోతే పీడీ యాక్ట్ పెట్టి జైలు పాలు చేస్తామని ఆకతాయిలకు రౌడీషీటర్ కు హెచ్చరికలు జారీ చేశారు. ఇకపై గ్రామాలలోని వివాదాల్లోకి తల దూరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో రౌడీ షీటర్ వై బాబు రెడ్డి కవిలి వెంకయ్య, బీగాల మోహన్ @ పాండు. ఎం మహేష్, టి సునీల్, టీ గౌతమ్ @ గని, వై అజిత్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, ఓబుల్ రెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో, మామిడి పిందె దశలో చేపట్టవలసిన సస్య రక్షణ పై శిక్షణా కార్యక్రమం

▪ శాస్త్రవేత్త పిఎస్ సుధాకర్, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు!




పూతలపట్టు మార్చి 10 మనం న్యూస్: ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మామిడి పిందె దశలో చేపట్టవలసిన సస్య రక్షణ పై అవగాహన కార్యక్రమం పూతలపట్టు మండలం చిటిపి రాళ్లగ్రామం నందు నిర్వహించడం జరిగిందని ఉద్యాన అధికారిని లక్ష్మి ప్రసూన తెలియజేశారుఈ కార్ర్యమానికి శాస్త్వ్ పిఎస్ సుధాకర్ కెవికె తిరుపతి. జిల్లా ఉద్యాన అధికారి పిరామాంజనేయులు గహాజరు అయ్యారు.ప్రస్తుతం మామిడి తోటలలో తేనె మంచు పురుగు తామర పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంది వీటి నివారణకు బ్యూప్రో ఫెజిన్ + అసిఫేట్ 1 గ్రా /లీ కలిపి పిచికారి చేసుకోవాలి అని సూచించారు. కాయలు వృద్ధి చెందే దశ లో నిమ్మ కాయ సైజ్ ఉన్నపుడు కాయ లకు కవర్లు కట్టడం వలన నాణ్యమైన కాయలు పొంది మంచి ధర పొందే అవకాశం ఉందని సూచించారు.అలాగే మామిడి లో పూత నుండి కాయ కోత వరకు తీసుకోవలసిన సస్య రక్షణ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మామిడి రైతులు , రైతు సేవ కేంద్ర సిబ్బంది ఉద్యాన అధికారి లక్ష్మి ప్రసూ మామిడి రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 13వ తేదీన విశ్వకర్మ ప్రదర్శనమేళా

▪ రామచంద్రాపురం



ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి శిల్పారామం, మదనపల్లి సిటిఎం రోడ్ శివాజీ నగర్ లోని పద్మావతి కల్యాణ మండపంలో ఎంఎస్ ఎంఈ డెవలప్మెంట్ మరియు ఫెసిలిటేషన్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో (మార్చి 13వతేది నుండి 15 వతేదీ వరకు) మూడు రోజులపాటు ప్రధానమంత్రి విశ్వకర్మ ప్రదర్శన మేళాను నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ మురళీమోహన్ (చినబాబు) తెలిపారు. మంగళవారం రామచంద్రాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ అసంఘటిత రంగ చేతి వృత్తి కళాకారులకు ఆర్థిక స్వాలంబన కల్పించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో తిరుపతి తో పాటు అన్నమయ్య జిల్లా పరిశ్రమల కేంద్రం డిఆర్డిఏ మెప్మా సహకారంతో కుటుంబ ఆధారిత చేతివృత్తుల వారికి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడాకి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కుమ్మరి, వడ్రంగి,చెప్పులు కుట్టడం, చర్మకారులు, బట్టలు కుట్టే దర్జీలు, మత్స్యకారులు, చేప వలలు తయారీదారులు, బుట్టల అల్లకం దారులు, బీగాలు తయారీదారులు, శిల్పాలు చెక్కు వారు, రజకులు, తాపీ మేస్త్రిలు, మంగళ షాప్ నిర్వాహకులు, పడవల తయారీదారులు వంటి 18 రకాల చేతి వృత్తుల వారు ఈ మేళాను సందర్శించడానికి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని చేతి వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎం వి ఐ శివలింగయ్య



రామసముద్రం, మార్చ్ 10 మనం న్యూస్ :రామసముద్రం మండల కేంద్రంలో మంగళవారం ఎంవీఐ శివలింగయ్య వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని, ఫిట్ నెస్ లేని వాహనాలకు జరిమానాలు విధించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని అయన ఉన్నారు తెలిపారు.

## కట్టుదిట్టమైన బందోబస్తుతో పోలీస్ స్టేషన్ కు చేరిన 10వ తరగతి ప్రశ్నాపత్రాలు



రామసముద్రం, మార్చ్ 10 మనం న్యూస్ :ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో భాగంగా ప్రశ్నాపత్రాలు మంగళవారం పోలీసు స్టేషన్ కు చేరుకున్నాయి. రామసముద్రం ఎస్సై మాట్లాడుతూ పరీక్ష పత్రాలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య పరీక్షా పత్రాలను స్టేషన్ కు తరలించి భద్రపరిచి నట్లు తెలిపారు . పరీక్షలు ప్రారంభమయ్యే వరకు పోలీసుల పర్యవేక్షణలోనే వాటిని భద్రంగా ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలియ చేసారు.

## ఘనంగా ఆర్టిఐ విభాగ అధ్యక్షుడు నీరుకట్టి నేతాజీ జన్మదిన వేడుకలు..



ఎస్ ఆర్ పురం మర్చి 10 మనం న్యూస్..ఎస్ఆర్ పురం మండలంలోని మంగళవారం సాయంత్రం పుల్లూరు గ్రామానికి చెందిన ఆర్టిఐ విభాగ అధ్యక్షుడు నీరు కట్టి నేతాజీకి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.. అనంతరం టపాకాయలు పేల్చి కేక్ కటింగ్ నిర్వహించి బంధుమిత్రులకు పంచిపెట్టారు.. అనంతరం మిత్రులు ఆయనకు దృశ్య సాల్వతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు.

▪ ఉత్సవ కమిటీ సభ్యులు.






పీలేరు మార్చి 10 మనం న్యూస్: దేవలంపేట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగిన బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ధ్వజారోహణం నుండి బ్రహ్మోత్సవాలు ముగింపు వరకు ప్రతిరోజుఅభిషేకం హోమాలు ఉత్సవ విగ్రహాల ఊరేగింపు రథోత్సవం కల్యాణోత్సవం అశ్వ, గరుడ వాహనం ఊరేగింపు తిరుమలంజనం ఫార్మేట్ ఉత్సవం పవళింపు సేవ వరకు పాల్గొన్న భక్తులు ఉబయదారులు, ఆలయ అర్చకులకు, విరాళ దాతలు అన్నదాతలు వస్త్రధాతలు పుణ్యదాతలు ఆలయ భూరి విరాళ దాతలు ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు గ్రామభక్తాదులకు, మాజీ ఆలయ కమిటీ సభ్యులకు కార్యనిర్వాహకులకు ఉత్సవ కమిటీ సభ్యులకు మీడియాకు,పోలీసు సిబ్బందికి, కళాకారులకు పారిశుద్ధ్య కార్మికులుకు అధికారులకు అనధికారులకు ప్రజాప్రతినిధులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు.ఉత్సవ కమిటీ సభ్యులు ధనంజయనాయుడు, ఎర్రయ్య, నారాయణ స్వామినాయుడు, కమలనాథ్, ధరణి, వెంకటేష్,మురళి, మునీంద్ర ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమార్ స్వామి.

## మొదటి మహిళా ఆదర్శమూర్తి

▪ సావిత్రిబాయి పూలే వర్ధంతికి ఘన నివాళి.

పీలేరుమార్చి 10 మనం న్యూస్: భారతదేశంలో మహిళల విద్యకు మార్గం చూపిన గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతినిస్మరించుకుంటూ. మంగళవారం మాల మహానాడు కార్యవర్గ సభ్యుడు ధరణి కుమార్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారతదేశంలోని మొదటి మహిళా గురువుగా గుర్తింపు పొంది సమాజంలో ఉన్న అజ్ఞానం, అసమానతలను తొలగించడానికి ఆమె జీవితాంతం కృషి చేశారని ఆమేను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరికీ విద్య అందే సమాజం నిర్మించేందుకు కృషి చేద్దాం అన్నారు.




## ఆలయ అభివృద్ధిపై చర్చలు

▪ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని కలిసిన ఈవో వెంకటేశ్వరరావు

శ్రీకాళహస్తి, మార్చి 10,మనం న్యూస్:శ్రీకాళహస్తి దేవస్థాన ఈవో వెంకటేశ్వరరావు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వారు చర్చించారు.ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన వసతులు కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై కూడా చర్చించినట్లు సమాచారం. ఆలయ అభివృదికి అవసరమైన సూచనలు, సలహాలను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈవోకు తెలియజేసినట్లు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు ఆలయ అభివృద్ధికి తోడ్పడతాయని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.

## బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు.




బంగారుపాళ్యం మార్చ్ 10.మనం న్యూస్: బంగారుపాళ్యం మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ మొత్తాన్ని చూపించి విద్యార్థులకు పోలీస్ స్టేషన్ యొక్క గొప్పతనాన్ని వివరించారు. పోలీసులు యొక్క విధివిధానాలను చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు.పోలీసులంటే అహర్నిశలు ప్రజల కోసం ధన,మాన,ప్రాణాలను కాపాడే వ్యక్తులని వివరించారు. పోలీసులంటే ఒకరు కూడా భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు.తప్పు చేసిన వాళ్ళు మాత్రమే భయపడాలని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐ ప్రసాద్,విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ ఆర్.ఎన్. జ్యోతినాథ్,ఇంచార్జ్ హిమగిరి, డైరెక్టర్ రవితేజ, ఉపాధ్యాయులు బేబీరాణి, ఉష,లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ శాఖ చిత్తూరు జిల్లా ఉద్యోగులు సంఘం అధ్యక్షులుగా బంగారు పాళ్యం సబ్

▪ రిజిస్టార్ యం.యోగానంద్ ఏకగ్రీవం.



బంగారుపాలెం మార్చ్ 10. మనం న్యూస్: చిత్తూరు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా బంగారుపాళ్యం సబ్ – రిజిస్టర్ ఎం యోగానంద్ సోమవారం ఏకగ్రీవంగా నియమితులైనారు. సీనియర్ అసిస్టెంట్ విజయ్ కోశాధికారి గా నియమితులైన శుభ సందర్భంగా బంగారు పాళ్యం డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుస్సా నాగరాజ గౌడ్ ఆధ్వర్యంలో బంగారు పాళ్యం సబ్ –రిజిస్టార్ కార్యాలయం లో మంగళవారం ఘనంగా పుష్పగుచ్చం అందచేసి శాలువాలు కప్పి సన్మానించడమైనది. ఈకార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పద్మనాభ పిళ్లై,ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ లాల్, కార్యదర్శి సురేష్, కోశాధికారి సుజాత , సభ్యులు ప్రసాద్,రాజా,చిన్నమ్మ, శివ, స్టాంప్ వెండర్స్ దినేష్, అభిరామ్, ఈశ్వర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్పివి వ్యాక్సిన్



శాంతిపురం మండలం మార్చి 10 మనం న్యూస్: హెచ్ పివి వ్యాక్సిన్ ఆడపిల్లలకు వేయటం వలన గర్భాశయం నందు క్యాన్సర్ నివారించవచ్చునని రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శివ కుమారి తెలియజేశారు. మంగళవారం రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో టిడిపి నాయకులు మరియు వైద్యాధికారి డాక్టర్ శివకుమారి ఆధ్వర్యంలో 14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్ పి వి వాక్సిన్ వేయడం జరిగిందన్నారు.ఈ వాక్సిన్ వల్ల ఆడపిల్లలకు గర్భాశయ క్యాన్సర్ ను నివారించ వచ్చు అని తెలిపారు.వాక్సిన్ వేసుకున్నవారికి తేలిక పాటి జ్వరం వస్తుందని రెండు రోజులకు పూర్తిగా తగ్గిపోతుందని పిల్లల తల్లితండ్రులకు తెలిపారు. ఎటువంటి భయాలు పడకుండా 14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్ పి వి వాక్సిన్ రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రెస్కో డైరెక్టర్ బసవరాజు, యూనిట్ ఇంచార్జ్ ఆర్ఎస్ మని, పార్టీ ప్రెసిడెంట్ జయరాజ్, పంచాయతీ కార్యదర్శి కే వై శివ శంకరయ్య,వైద్య సిబ్బంది వెంకటరమణ,మంజుల, హైమావతి ,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కైలాస ధామంకు లక్ష రూపాయలు విరాళం...!

▪ పి ఎల్ ఆర్ క్యాండీ అధినేత లవ్లీనాథ్ రెడ్డి.



చంద్రగిరి మార్చి10 మనం న్యూస్ : చంద్రగిరి పట్టణంలో నిర్మిస్తున్న కైలాస ధామంకు దాతలు ముందుకువస్తున్నారు.కైలాస ధామం నిర్మాణంలో నేను సైతం అంటూ ముందుకు వచ్చిన తొండవాడ చెందిన పి ఎల్ ఆర్ క్యాండీ అధినేత లవ్లీనాథ్ రెడ్డి.కైలాస ధామంకు లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. లవ్లీనాథ్ రెడ్డి.విరాళం ప్రకటించిన దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కైలాస ధామం కమిటీ సభ్యులు.



## విఆర్ఎల సంఘం మండల అధ్యక్షుడుగా "బుజ్జిబాబు"

- కార్యదర్శిగా మధు, ఉపాధ్యక్షురాలుగా రూపవతి,

చంద్రగిరి, మార్చి 10 మనం న్యూస్ : చంద్రగిరి మండల విలేజ్ రెవెన్యూ అధికారుల (విఆర్ఏ) సంఘం ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవమైనట్లు సంఘం నూతన అధ్యక్షుడు, పనపాకం విఆర్ఏ టి. బుజ్జిబాబు తెలిపారు. గత కొన్నేళ్ళుగా విఆర్ఎలకు మండలంలో కార్యవర్గం లేకపోవడంతో రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు అందరి ఆమోదంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఇందులో విఆర్ఎల సంఘం మండల అధ్యక్షుడుగా టి.బుజ్జిబాబు, కార్యదర్శిగా శానంబట్ల విఆర్ఏ కె.మధు, ఉపాధ్యక్షురాలుగా చిన్న రామాపురం విఆర్ఏ 3. రూపవతి. కోశాధికారిగా ఎ. కోటేశ్వరావు, జాయింట్ సెక్రటరీగా కె. జగన్నాధం, సలహాదారుడుగా ఎం.అనిల్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శివరామసుబ్బయ్య, డిప్యూటీ తహశీల్దార్ దివాకర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## త్రాగునీటి సమస్యలపై తక్షణమే స్పందించాలి

- ఎంపీడీవో ఏపీఆర్ కుమార్



శాంతిపురం మండలం మార్చి 10 మనం న్యూస్ : రానున్న వేసవి కాలమును దృష్టిలో పెట్టుకుని శాంతీపురం మండలములోని అన్ని గ్రామాలలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య ఉండకూడదని గ్రామ స్థాయిలో పంచాయతీ అభివృద్ధి అధికారులు ఇంజనీరింగ్ సహాయకులు క్షేత్ర పరిశీలన చేసి అవసరమైన చోట్ల కొత్త బోర్లు వేయుట, మరమ్మత్తులు వున్నచో వెంటనే తెలపాలని ఏపీఆర్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయము, శాంతీపురం నందు పంచాయతీ అభివృద్ధి అధికారులు ఇంజనీరింగ్ సహాయకులతో వివిధ అంశాలపై సమీక్షా సమావేశము నిర్వహించారు హెచ్.ఎన్.ఎస్ ఎస్ . హంద్రీనీవ కాలువ వలన శాంతీపురం మండలములో సుమారు 30 చెరువులు నిండినది, ఈ చెరువులకు దిగువ వున్న గ్రామాలలో గల బోర్లు రీచార్జ్ కాబడినది. హెచ్ ఎన్ ఎస్ ఎస్ హంద్రీ నీవా కాలువకు ఎగువ వున్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓ అధికారులకు తెలియజేశారు.

## కుటుంబ పోషణకు చేసుకున్న బంక్ ను తొలగించారు

- బాధితురాలు చంద్రమ్మ




తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చి 10 మనం న్యూస్ : మాస్థలంలో మేము కుటుంబ పోషణ కోసం మా పూర్వీకులు దారి కోసం విడిచిపెట్టిన స్థలంలో చిన్నపాటి బంక్ ను ఏర్పాటు చేసుకుంటే రాజకీయ నాయకుల ఒత్తిడితో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ తన సిబ్బందితో మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వచ్చి దౌర్జన్యంగా కూల్చివేశారని ఆవేదన తో బాధితురాలు చంద్రమ్మ తెలిపారు . మంగళవారం తిరుపతి ప్రెస్టేజ్ లో విలేకరుల సమావేశంలో శ్రీకాళహస్తి మిట్ట కండ్రిగ కు చెందిన చంద్రమ్మ కుటుంబ సభ్యులతో కలిసిమాట్లాడుతూ మాకు ఎటువంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా ఒక్కసారిగా బంకు వద్దకు చేరుకొని అధికారులు కూల్చేచ్చారని ఆరోపించారు.దీని వెనుక టిడిపికి చెందిన రమేష్ బాబు అనే వ్యక్తి కమిషనర్ పై ఒత్తిడి తీసుకువచ్చారని ఆరోపించారు.మేము అప్పుల బాధలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని,ఈ పరిస్థితులలో జీవనాధారం కోసం ఏర్పాటు చేసుకున్న బంక్ ను తొలగించేసారని అన్నారు.జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నార.

## నన్ను నిలిపేయడానికి గల కారణం

- సీనియర్ ఇంగ్లీష్ టీచర్ బి ప్రతాపరెడ్డి.




తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చ్ 10 మనం న్యూస్ : రాజు అండ్ అలెన్ విద్యా సంస్థలలో పనిచేయుచున్న నన్ను నిలిపేయడానికి గల కారణం తెలపాలని సీనియర్ ఇంగ్లిష్ టీచర్ బి ప్రతాపరెడ్డి తెలపాలన్నారు .మంగళవారం తిరుపతి ప్రెస్ కబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ ఇంగ్లిష్ టీచర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తిరుపతి ఏఐఆర్ బైపాస్ రోడ్డు నందు రాజు అండ్ అలెన్ విద్యా సంస్థలలో ఇంగ్లిష్ టీచర్ గా పని చేస్తున్నానని,ఏ కారణము లేకుండా నన్ను ఆగి పొమ్మన్నారని, రాజంపేట బ్రాంచ్ కు వెళ్లి అడ్మిషన్స్ చేయమని బెదిరిస్తున్నారని,నాకు మానసిక,మతిస్థిమితం లేని కుమారుడు ఉన్నాడని, అతడిని చూసుకోవాలని కోరిన వినలేదన్నారు.స్కూల్లో చేరిన వెంటనే అపాయింట్మెంట్ లెటర్, అగ్రిమెంట్ లెటర్ ఇవ్వలేదని, దీనితో పాటు నోటీస్ పీరియడ్ కూడా ఇవ్వలేదని, ఏవి ఇవ్వకుండానే స్కూలు నుండి ఆగిపొమ్మని, చెబుతున్నారని ఆరోపించారు.డైరెక్టర్ ఆఫ్ రాజు స్కూల్స్,మాజీ ఏజీఎం రాజు,హెచ్.ఎం తన భార్యకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని, మీ ఆయనను ఎక్కడా పని చేయకుండా చేస్తామని, బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. ఇస్తానన్నా జీతం కూడా ఇవ్వకుండా చంపుతామని బెదిరిస్తున్నారని, వారి నుండి నాకు ప్రాణహాని ఉందని,తగు న్యాయం చేయాలని, సంబంధిత అధికారులను కోరుతున్నట్లు చెప్పారు.

## రేపు దివ్యాంగుల సహాయ పరికరాల గుర్తింపు శిబిరం: ఎంపీడీవో మహమ్మద్ రఫీ

పిచ్చాటూరు మార్చి 10 మనం న్యూస్:మండల కేంద్రమైన పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో గురువారం మండలంలోని దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక అవసరాలు గల వారికి సహాయ పరికరాల పంపిణీ కోసం లబ్దిదారుల గుర్తింపునకు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహమ్మద్ రఫీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. సహాయ పరికరాలు కావలసిన లబ్దిదారులు 60 సంవత్సరాల నుండి వారు వారి రేషన్ కార్డు ఆధార్ కార్డు రెండు పాస్పోర్ట్ ఫోటోలు ఫోన్ నెంబరు తీసుకురావాలన్నారు. దివ్యాంగులు అదనంగా సదరన్ సర్టిఫికెట్ యు డి ఐ డి కార్డు జిరాక్స్ రెండు సెట్లు తెచ్చుకోవాలని తెలిపారు. వృద్ధులకు చేతి కర్రలు, దివ్యాంగులకు చంక కర్రలు, వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు, రోటవేటర్స్, అందులకు చేతి వాచ్, లెప్రసీ వ్యాధి గ్రస్తులకు కిడ్స్ మొదలగునవి కృత్రిమ అవయవాలు పరికరాలు పంపిణీ కొరకు నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# శక్తి యాప్ ప్రాముఖ్యతపై అవగాహన

- మంచి స్పర్శ,- చెడు స్పర్శ "ధైర్య స్పర్శ", బాల్యవివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం, హెల్ప్ లైన్ నంబర్ల వినియోగం
- యాప్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన చిత్తూరు జిల్లా మహిళా పోలీసులు.



(చిత్తూరు,మార్చ్10,మనం న్యూస్):–చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, IPS ఆదేశాల మేరకు శక్తి టీం నోడల్ అధికారి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్. ఆర్.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో మంగళవారం డిఈఓ కార్యాలయము ప్రక్కన గల ప్రభుత్వ పాఠశాల నందు మహిళా స్టేషన్ ఎస్.ఐ. శివశంకర మరియు ASI ఎత్తిరాజులు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ మాట్లాడుతూ, మీరంతా భవిష్యత్తు పౌరులు. అందుకే చిన్న వయసులోనే మీకు మంచి–చెడు తెలిసేలా అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం. మంచి స్పర్శ – చెడు స్పర్శ గుర్తించగలగాలి. ఎవరైనా అనవసరంగా తాకితే, మీకు అసౌకర్యంగా అనిపిస్తే వెంటనే NO అని చెప్పి, నమ్మకమైన గురువుగారికి లేదా తల్లి తండ్రులకు లేదా పోలీసులకు చెప్పాలి.బాల్యవివాహం ఒక పెద్ద సమస్య. బాలికలు 18 సంవత్సరాలు పూర్తిచేయక ముందే పెళ్లి జరపడం చట్ట విరుద్ధం. చిన్న వయసులో పెళ్లి చేస్తే చదువు ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు రావడం, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. అందుకే మీరు చదువులో ముందుకు వెళ్లి, జీవితాన్ని సక్రమంగా తీర్చిదిద్దుకోవాలి.పోక్సో చట్టం చాలా కఠినమైనది. 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక వేధింపులు, దాడులు జరిగితే దానికి కఠినమైన శిక్షలు ఉంటాయి. ఇలాంటి సంఘటన ఎప్పుడైనా ఎదురైతే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలి.అత్యవసర పరిస్థితుల్లో 112 (ఎమర్జెన్సీ నంబర్), 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), వంటి హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తుంచుకోవాలి. ఇవి మీకు వెంటనే సహాయం అందిస్తాయి.బాలికల కోసం ప్రభుత్వం అందించిన శక్తి యాప్ చాలా ఉపయోగకరమైనది. ఎటువంటి ప్రమాదం ఎదురైనా ఆ యాప్‌లో సులభంగా పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. మీ భద్రత కోసం తప్పనిసరిగా ఈ యాప్ ఉపయోగించాలి.మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అత్యవసర సమయంలో ఒకే (SOS) బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం.

- యూనియన్ బ్యాంక్ మహిళా దినోత్సవంలో నగర మేయర్ డా శిరీష..




అభివృద్ధి చెందుతున్న సమాజంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష అన్నారు.. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ హాజరైనారు.. ఈ సందర్భంగా డా శిరీష మాట్లాడుతూ మాజంలో సగభాగంగా ఉన్న మహిళలు అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న సమాజంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

న్ని రంగాల్లో కీలక భూమిక 5గతంలో మహిళలు కొన్ని రంగాలకు పరిమితం అయ్యేవారు.. కానీ ఆధునిక మహిళ పురుషులతో సమానంగా ఉన్నతాధికారులుగా , సాంకేతిక నిపుణులుగా, డాక్టర్లుగా, అధ్యాపకులుగా, శాస్త్రవేత్తలుగా, రాజకీయ నేతలుగా అన్ని రంగాల్లో పురుషులకు తీసిపోకుండా రాణిస్తూ సమాజ అభివృద్ధిలో తమ వం తు పాత్ర పోషిస్తున్నారు. నేడు తిరుపతి నగరం సుం దరంగా కనిపిస్తుంది అంటే అందుకు కారణం ప్రజలు నిద్రలేచే లోపు నగరాన్ని సుబ్రంగా తీర్చిదిద్దేది మహిళ. తనకోసం కూడా మహిళ ఆలోచించాలి.

అన్ని రకాల పనులు చేస్తూనే కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా సహకరిస్తుంది మహిళ. ముఖ్యంగా భావి భారత పౌరులను ఉన్నత స్థాయి పౌరులుగా తల్లి పెంపకంలోనే తీర్చిదిద్దుతారు. కుటుంబ బాధ్యతలు నిర్వహణ మహిళ మాత్రమే చేసే అదనపు ప్రత్యేక పని ఈ విషయంలో మహిళ తన ఆరోగ్యాన్ని సైతం పట్టించుకోదు.. మారుతున్న పరిస్థితులలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది.. ప్రతి మహిళా తన ఆరోగ్యానికి ప్రత్యేకంగా కొంత సమయం కేటాయించాలి.. ఒక ప్రసూతి వైద్యురాలిగా ప్రతి మహిళా పిల్లలు, కుటుంబ సభ్యుల బాగు గురించి ఆలోచించినట్లు తన గురించి ఆలోచించని వారినే ఎక్కువ మందిని గమనించాను. ఈ వైకరిలో మార్పు రావాలి. తన ఆరోగ్యాన్ని గురించి కూడా ప్రత్యేక సమయం కేటాయించాలి.మహిళలు తన వృత్తితో బాటు తనకు నచ్చిన ఆసక్తి ఉన్న అంశాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తోటి మహిళలకు తమ వంతు సాయం చేయడం ద్వారా ప్రతి మహిళా సర్వతోముకాబివృద్ధికి దోహద పడాలని మేయర్ డా శిరీష పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేయర్ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను సన్మానించారు.. చివరగా ఉద్యోగులు, నేతలు, అధికారులు కలిసి మేయర్ డా శిరీష ను ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లా ఇండియన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాపలా కుక్క గారు కులుకుతీసిందా..!

- ప్రజల మధ్య గడిపిన రోజులు ఉన్నాయా.?
- పెంచలయ్యకు నీకు ఉన్న సంబంధం ఏంటి
- టీటీడీ ఏమి జరిగినా నో భాను ప్రకాష్ రెడ్డి
- వైసిపి నాయకుల ప్రశ్నలు




తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చ్ 10 మనం న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం లో పాలకమండలి సభ్యులుగా ఉన్నటువంటి భాను ప్రకాష్ రెడ్డి కాపలా కుక్కలాగా పనిచేస్తున్నానని గతంలో అన్నారని రెండు సంవత్సరములుగా అధికారంలో ఉండగా శ్రీవారి సొమ్ము బంగారును దొంగతనం చేసినప్పుడు కుక్క లా.. కాపలాదారు గా చెప్పుకున్న భాను ప్రకాష్ రెడ్డి.. కునుకు తీశారా... వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆరే అజయ్ కుమార్ అన్నారు. అలాగే వాసు యాదవ్ మాట్లాడుతూ భాను ప్రకాష్ రెడ్డి ఉంటే ఎయిర్పోర్టులో లేదా తిరుమల కొండపై కనిపిస్తారే తప్ప ప్రజల మధ్య గడిపిన రోజులు ఉన్నాయని ప్రశ్నించారు. ఎయిర్ పోర్ట్ లో ఉంటే నాయకులతో పరిచయాలు తిరుమలకు వెళితే సేవాటి మెట్ల దర్శనాలు పనులతో బిజీగా ఉంటారని కనీసం వార్డు మెంబర్గా కూడా గెలవని భాను ప్రకాష్ రెడ్డికి రెండుసార్లు పాలకమండలలో సభ్యత్వ మా బిజెపిలో ఉన్నది అందుకేనా అని అన్నారు. అలాగే పసుపులేటి సురేష్ మాట్లాడుతూ శ్రీవారి ఆలయంలో కోటి రూపాయలు విలువ చేసే బంగారం దొంగతనం చేసిన పెంచలయ్యకు నీకు ఉన్న సంబంధం ఏమిటి అని ప్రశ్నించారు . పాలకమండలి సభ్యులుగా ఉన్న భాను ప్రకాష్ రెడ్డి పెంచలయ్య దొంగతనంను ఇట్టలేదని, అధికారంలో ఉండగా సిసి కెమెరాలు ఫుటేజీని ఎందుకు పరిశీలించలేదని బంగారు దొంగతనం బయటపడిన తరువాత ఇంతవరకు సిసి ఫుటేజీలను బయట పెట్టుకోవడానికి కారణం పెంచలకో మీకు సంబంధాలు ఏమన్నా ఉన్నాయా అని అనుమానంగా ఉందని అన్నారు. ఆలయంలో శ్రీవారి సొమ్ము దోచుకుంటుంటే నో భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ చైర్మన్ అస్లీల వీడియోలు బయట పడ్డప్పుడు నో భాను ప్రకాష్ రెడ్డి , 6 మంది భక్తులు తొక్కిసలాటలో చనిపోతే నో భాను ప్రకాష్ రెడ్డి , 600 గ్రాములు కోటి రూపాయలు విలువ చేసే బంగారం చోరీ జరిగినప్పుడు ఎక్కడున్నాడు ఈ భాను ప్రకాష్ రెడ్డిని సినిమా తరహాలో ప్రశ్నించారు . గతంలో రవికుమార్ 9 విదేశీ కరెన్సీ నోట్లను దొంగతనం చేసినప్పుడు పట్టుబడిన వీడియోలను వైసీపీ అధికారంలో ఉండగా బయటపెట్టి శ్రీవారి సొమ్మును తిరిగి చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా డబ్బును తిరిగి ఆలయానికి అందేలా చూసామని కూటమి ప్రభుత్వం అధికారంలో కూటమి నాయకులు పాలకమండలి చైర్మన్గా అలాగే సభ్యులుగా ఉండగా దొంగతనం జరిగిన సిసి ఫుటేజీలను ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు.. దీనిపై సిబిఐ విచారణ జరిపి నిజాలను బయటపెట్టాలని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు ఆరే అజయ్ కుమార్, వాసు యాదవ్, పసుపులేటి సురేష్ , అనిల్ రెడ్డి, అర్ముగం తదితరులు పాల్గొన్నారు .

# మాతృశ్రీ స్కూల్ వార్షికోత్సవంలో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి






మాతృశ్రీ విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, అంకితభావం అలవరుచుకోవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని అన్నారు.సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువులకే అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిదడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని, ఇది వారి మానసిక వికాసానికి తోడ్పడుతుందని సూచించారు. విద్యా రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని వివరిస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.శెట్టిపల్లి సమస్యల పరిష్కారానికి తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి వినతి శెట్టిపల్లి గ్రామంలో దీర్ఘకాలంగా పెండింగ్ లో అభివృద్ధి పనులపై తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని శెట్టిపల్లి గ్రామస్తులు మరియు రైతు ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.తుడా కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. శెట్టిపల్లి పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారుల నిర్మాణం మరియు వీధి దీపాల ఏర్పాటుపై చర్చించారు. ప్రాంతంలో తుడా మాస్టర్ ప్లాన్ రోడ్ల అమలు వల్ల స్థానికులకు కలిగే ప్రయోజనాలు, ఇబ్బందుల గురించి వివరించారు. శెట్టిపల్లి ప్రజలకు నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి గ్రామ ప్రముఖులు, రైతులు మరియు నాయకులు పాల్గొన్నారు.



## ఆడపిల్లలను కాపాడుకుందాం – చదివిద్దాం" అవగాహనపై ఆశా సమీక్ష సమావేశం

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 10, మనం న్యూస్: బుచ్చినాయుడు కండ్రిగ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల నిర్వహించే ఆశా సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించబడింది. ఈ సమావేశం డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ మరియు ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా "ఆడపిల్లలను కాపాడుకుందాం – చదివిద్దాం, పౌష్టిక ఆహారం అందిద్దాం, సరైన వయసులో వివాహం చేద్దాం" అనే అంశంపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం దేశంలో ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో లింగ వివక్షను నిరోధించేందుకు చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే సంబంధిత వైద్యులు మరియు పరీక్ష చేయించుకున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఆడపిల్లలను కూడా మగ పిల్లలతో సమానంగా చదివించి, మంచి పోషకాహారం అందించాలని, వారు శారీరకంగా, మానసికంగా మరియు ఆర్థికంగా స్థిరపడిన తర్వాతే వివాహం జరిపించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలకు 21 సంవత్స రాలు, పురుషులకు 25 సంవత్సరాలు పూర్తయ్యాకే వివాహం జరిపించాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు మరియు యువతలో అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు.

## బి.వి.పురం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



శ్రీకాళహస్తి రూరల్, మార్చి 10, మనం న్యూస్:శ్రీకాళహస్తి రూరల్ మండలం బి.వి.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు ఈశ్వరయ్య కాలనీ మోడల్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు సత్కరించి తమ గౌరవాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.వి.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత గౌడ్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం తమకు ఎంతో ఆనందదాయకమని తెలిపారు. మహిళలు విద్యారంగంలో చేస్తున్న సేవలు సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి మోహన్, షకీరా, శేఖర్, వెంకట్ తదితరులు మరియు ఈశ్వరయ్య కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నల్లగంగమ్మ జాతరకు సారె సమర్పించిన శ్రీకాళ హస్తీశ్వర దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్



శ్రీకాళహస్తి, మార్చి 10, మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని బహుదూర్ పేటలో గల శ్రీ శ్రీ శ్రీ నల్ల గంగమ్మ తల్లి జాతర మహోత్సవానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరఫున చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ సారె సమర్పించారు.ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఆనవాయితీగా ప్రతి సంవత్సరం నల్ల గంగమ్మ తల్లి జాతర సందర్భంగా దేవస్థానం తరఫున సారె సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధితో పాటు అనుబంధ ఆలయాలు మరియు పరిసర ప్రాంతాల ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్ల గంగమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ కంటా రమేష్, ఆలయ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## వేరుశనగ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ




బి.ఎన్. కండ్రిగ, మార్చి 10, మనం న్యూస్: బి.ఎన్. కండ్రిగ మండలంలోని నెలవోయ్ ప్రాంతంలో వేరుశనగ పంట పండించే రైతులకు మరియు వ్యాల్యూ చైన్ క్లస్టర్ కింద వేరుశనగ పంట సాగు చేస్తున్న రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేవీకే (KVK) నుండి ఎంటమాలజీ శాస్త్రవేత్త జి. అనిల్ కుమార్ పాల్గొని వేరుశనగ పంటకు వచ్చే వివిధ రకాల పురుగులు, తెగుళ్లు మరియు వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. పంటను రక్షించుకునే విధానాలపై తగిన సలహాలు, సూచనలు అందించారు.అదేవిధంగా వ్యవసాయ అధికారి షణ్ముఖం వేరుశనగ పంట ప్రాముఖ్యతను వివరించి, వేరుశనగ వాడకంతో మానవ ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సులూరుపేట ఎఫ్ పీఓ (FPO) నుండి కన్నయ్య నాయుడు పాల్గొని తమ సంస్థ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు, కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఏడీఏ రమేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రేవతి మరియు రైతులు పాల్గొన్నారు.

## పాలేగార్ కులాభివృద్ధికి మీ సేవలు అభినంద నీయం: గుంతకల్ బృందం



పిచ్చాటూరు మార్చి 10 మనం న్యూస్: తిరుపతి జిల్లా తూర్పు మండలాల పాలే గార్ కుల సంఘ నాయకుల కుల అభివృద్ధి సేవలు అభినందనీయమని గుంతకల్ పాలే గా ర్ కుల సంఘ నాయకుల బృంద సభ్యులు తెలిపారు. మంగళవారం గుంతకల్ లోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆ కుల సంఘం తూర్పు మండలాల తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు బీమా. రమేష్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్య, రాజకీయ, ఆర్థికంగా కులానికి చెందినవారు ఎదుగుదలకు తీసుకోవలసిన ప్రణాళికను రూపొందించుకున్నారు. విభేదాలు వీడి సమైక్యంగా ఓ బి సి కుల ధ్రువీకరణ కోసం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మస్తానయ్య, శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళభైరవ స్వామికి ప్రత్యేక అభిషేకాలు



శ్రీకాళహస్తి, మార్చి10,మనం న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ కాలభైరవ స్వామి వారికి మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్ వారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, హారతులు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమ, గంధం, నారికేళ జలం, విభూది, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, పురప్రజలు విశేషంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## కామ్రేడ్ ఆమనిగంటి శ్రీనివాసులు 105వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



శ్రీకాళహస్తి, మార్చి 10, మనం న్యూస్: ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ ఆమనిగంటి శ్రీనివాసులు గారి 105వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తిలోని ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ భవనంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన సంఘ నాయకులు, ఉద్యోగులు ఆయన ఉద్యోగుల సంక్షేమం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఉద్యోగుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చెంచు రత్నం యాదవ్, కార్యదర్శి బాలచంద్రయ్య, సహా అధ్యక్షులు హరినాథ్ బాబు, ఉపాధ్యక్షులు శివకుమార్, రవి, తులసీరామ్, జాయింట్ సెక్రటరీలు ఉమాదేవి, గోవిందస్వామి, సూర్యప్రకాశ్, నాగరాజు, గణేష్, సోమశేఖర్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శృంగేరి పీఠాధిపతికి శ్రీకాళహస్తిలో ఘన స్వాగతం

- జల వినాయక స్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా





జగద్గురువుకు స్వాగతం

శ్రీకాళహస్తి, మార్చి 10,మనం న్యూస్: శ్రీ శ్రీ జగద్గురు మహా సంస్థానం శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి జీ మంగళవారం రాత్రి శ్రీకాళహస్తికి విచ్చేశారు.రాత్రి 9 గంటలకు శ్రీ జల వినాయక స్వామి ఆలయం వద్ద నుండి మహాస్వామి వారిని ఘనంగా ఆహ్వానించి ఊరేగింపుగా విడిది కేంద్రం వరకు తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహణాధికారి బీకే వెంకటేశులు మహాస్వామి వారిని సాదరంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, వేద పండితులు, అర్చకులు, బీజేపీ వైస్ ప్రెసిడెంట్ కోలా ఆనంద్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏవో హేమమాలిని, ఏఈఓ లోకేష్ బాబు, ఆలయ



## మహిళా న్యాయవాదులను సన్మానించిన ఐ.ఏ.ఎల్.

రాయచోటి మనం న్యూస్ మార్చి 10: అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం మహిళా న్యాయవాదులను భారత న్యాయవాదుల సంఘం ఘనంగా సన్మానించింది భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఈశ్వర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనందకుమార్ ఆధ్వర్యంలో రాయచోటి బార్ అసోసియేషన్ కి చెందిన మహిళా న్యాయవాదులైన లక్ష్మీదేవి, కృష్ణమ, వరలక్ష్మి, మాధవి, శివమ్మ , కైరున్ బి, మహబూబ్ జాన్, మక్బూల్ జాన్, ముకుందా ప్రియా లను ఘనంగా సన్మానించారు. న్యాయవాది థామస్ సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో న్యాయవాదులు రాయచోటి బార్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డి భాష, మిఠాయిగిరి ఖాదర్బాషా నాగ ముని, హూ మై యున్ భాష జగదీష్ ఇర్షాద్ నాగేంద్ర శివకుమార్ మల్లికార్జున రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు

## నిస్సార్ అహమ్మద్ ను ఆప్యాయంగా పలికరించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి

- ఈనెల 18 న విజయవాడలో ఇఫ్తారు విందు





మదనపల్లె, మార్చి 10,మనం న్యూస్:మైనారిటీల పక్షాన నిలబడే ఏకైక పార్టీ వైయస్సార్ సిపి అని నిరంతరం ప్రజలకు చేరువగా వుంటూ కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టాలని మాజీ మంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ సిపి సమన్వయకర్తలకు సూచించారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ని మాజీ ఉప ముఖ్యమంత్రి అమ్ జాద్ బాషా తోకలిసి మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మగ్బుల్ సాహెబ్, నూరీ ఫాతిమా, ఖాదర్ బాషా, హాఫీజ్ ఖాన్, రుహుల్లా ఇఫ్తారు విందుపై చర్చించడానికి కలవడం జరిగింది. ఈ సందర్భంగా గుంటూరు ఇఫ్తారు విందు నిర్వహణలో ఉన్న ఇబ్బందులు చర్చించారు. దీనిపై ముస్లిం మైనారిటీ నేతల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ఈనెల 18 న విజయవాడలో నిర్వహించాలని వైఎస్.జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు.నిస్సార్ అహమ్మద్ ను ఆప్యాయంగా పలకరించిన వైఎస్.జగన్మోహన్ రెడ్డిమదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ను వైయస్సార్ సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ తో మాట్లాడారు. ప్రజలకు చేరువగా చేపట్టిన పార్టీ కార్యక్రమాలపై అభినందించారు. కూటమి ప్రభుత్వం అవలభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకుని వెళ్లడానికి ముందుండాలని సూచించారు.

## వృత్తి సేవలో ' నారీశక్తి' కిరీటం ఆమె సొంతం..

- లక్ష్మీదేవికి ప్రతిష్టాత్మక పురస్కారం..
- హర్షం వ్యక్తం చేసిన ఏపీ వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జి చంగల్ రాయలు....




రేణిగుంట: మార్చి 10, మనం న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి అర్బన్ మండలం తాసిల్దార్ కార్యాలయం నందు టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీదేవి ప్రతిష్టాత్మక ' నారీ శక్తి' అవార్డును అందుకున్నారు. ప్రైమ్ 9 న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వివిధ రంగాల్లో ఆమె అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ముఖ్యంగా ఫుడ్ సర్వీస్ మరియు ఫ్రెండ్స్ టెక్నాలజీ విభాగాల్లో ఆమె కనబరిచిన ప్రతిభ సేవా దృక్పథాన్ని నిర్వాహకులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విఆర్వో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి చంగల్ రాయలు ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీదేవి తన వృత్తిలోనే కాకుండా అన్ని రంగాల్లో చురుకుగా ఉంటూ ఈ స్థాయికి ఎదగడం హర్షనీయమని ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి మనిషి కష్టానికి తగిన ప్రతిఫలం తప్పక ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## కర్ణాటక మద్యం అక్రమ విక్రయం పై కేసులు నమోదు

- 120 బెంగుళూరు విస్కీ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం

శాంతిపురం మండలం మార్చి 10 మనం న్యూస్: శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 120 బెంగుళూరు విస్కీ 90 మిల్లీలీటర్ల టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై నరేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాళ్ళబూదుగూరు గ్రామానికి చెందిన కె. శరవణ హోటల్ వ్యాపారం చేస్తూ అనుమతి లేకుండా కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. అతని వద్ద నుండి 45 బెంగుళూరు విస్కీ 90 మి.లీ టెట్రా ప్యాకెట్లు ఆర్. విజయ్ వద్ద నుండి 40 బెంగుళూరు విస్కీ టెట్రా ప్యాకెట్లు,ఎం.డి. వీనిల వద్ద నుండి 35 బెంగుళూరు విస్కీ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మద్యం కర్ణాటక రాష్ట్రంలోని కెంపాపురం గ్రామంలోని వైన్ షాపుల నుండి తీసుకువచ్చి అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి, రాళ్ళబూదుగూరు ప్రాంతంలో అనుమతి లేకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందన్నారు. ఈ ఘటనలపై రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్లు 30/2026, 31/2026, 32/2026 కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నరేష్ అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.